RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 399 పేజీలు : 6 వెల: రూ : 2 ఆదివారం , 30 జూన్ 2024

# ఏపీలో ఫించన్ లబ్ధిదారులకు డబుల్ ధమాకా



వాస్తవ తెలంగాణ న్యూస్ :ఈ నిబద్ధతతే చంద్రబాబును విజయతీరాలకు నడిపించింది అంటున్నారు ఏపీ జనాలు. ఎన్నికల ప్రచారంలో ఫించన్లను 3వేల నుంచి 4వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. చెప్పిన విధంగానే ప్రభుత్వంలోకి రాగానే తొలి సంతకం పెంచిన ఫించన్లపై పెట్టారు. ఇకపై నెలనెల ఫించన్లు అందుకునే వారికి ఒక వెయ్యి అదనంగా వస్తుంది. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు ఫించన్ దారులకు బహిరంగ లేఖ రాశారు. మీకు అండగా నిలుస్తూ.. సంక్షేమం చూసే ప్రజాప్రభుత్వం ఏర్పాటైందని అందులో పేర్కొన్నారు. జూలై 1 నుంచే పెంచిన ఫించన్లను ఇంటివద్దే అందిస్తామని, ఆర్థిక సమస్యలున్నా.. ప్రజా సంక్షేమం కోసం తొలి రోజు నుంచే నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశంలో ఇప్పటి వరకూ ఏ సీఎం చేయని విధంగా చంద్రబాబు నాయుడు జూలై 1న స్వయంగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి ఫించన్ ఇవ్వబోతున్నారు. ఈ చారిత్రక ఘట్టానికి తాడేపల్లిలోని పెనుమాక గ్రామం వేదిక కానున్నది.ఏపీలో ఫించన్‌దారులకు డబుల్ ధమాకా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. జూలై 1న ఇంటింటికి ఫించన్ పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. పెరిగిన ఫించన్‌తో పాటు గత మూడు నెలలుగా ఇవ్వాల్సిన అరియర్స్ 3వేలు కలిపి మొత్తం 7వేల రూపాయలను ప్రతి లబ్ధిదారుకు అందించనున్నారు. గత ప్రభుత్వం లాగే కొత్త ప్రభుత్వం కూడా ఫించన్ల దారులకు ఇంటి వద్దకే వచ్చి డబ్బు ఇవ్వనున్నది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం అమల్లో భాగంగా కూటమి ప్రభుత్వం పెంచిన సామాజిక భద్రతా పింఛన్లను జూల్కె 1న లబ్ధిదారుల ఇంటి వద్దే పంపిణీకి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 65,18,496 మంది ఫించనుదారులందరికీ పెంచిన ఫించన్లను ఒక్క రోజులోనే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయించాలన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి పింఛన్ల పంపిణీ విషయంలో అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు.ఒక్కొక్క ఉద్యోగి 50 గృహాల్లో ఫించన్లు పంపిణీ చేసేలా క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ చేసుకోవాలని ఆదేశించారు. సాధ్యమైనంత మేర ఒకే రోజు ఫించన్ల పంపిణీ పూర్తి చేయాలని కోరారు. అనివార్య కారణాల వల్ల ఎవరైనా లబ్దిదారులు మిగిలిపోతే మరుసటి రోజు కూడా పంపిణీ చేయాలన్నారు. ఆధార్, బయోమెట్రిక్, ఫేషియల్, ఐరిష్, ఆర్బీఐఎస్ ఆథంటికేషన్ ఆధారంగానే ఫించన్లు పంపిణీ చేయాలని, ఫించన్ డిస్ట్రిబ్యూషన్ సర్టిఫికెట్‌ను కూడా జారీ చేయాలని ఆదేశించారు. ఫించన్ల పంపిణీలో ప్రభుత్వానికి ఎలాంటి మాట రాకుండా పనిచేయాలని సూచించారు.ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఒకటవ కేటగిరీలోని వృద్ధులు, వితంతువులు తదితర 11 ఉప కేటగిరీలకు చెందిన వారి పింఛను సొమ్మును రూ.3 వేల నుండి రూ.4 వేలకు చంద్రబాబు ప్రభుత్వం పెంచింది. జూల్కె 1 న రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి పెరిగి పింఛను సొమ్ము నెలకు రూ.1,000 చొప్పున మూడు మాసాల బకాయిలు కలుపుకుని మొత్తం రూ.7,000ను పంపిణీ చేయాలని ఆదేశించారు. రెండో కేటగిరీలోని పాక్షిక దివ్యాంగులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు, మూడో కేటగిరీలోని పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ.5 వేల నుండి రూ.15 వేలకు మరియు నాలుగో కేటగిరీలోని కిడ్నీ, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.5 వేల నుండి 10 వేలకు పెంచిన పింఛన్ సొమ్ము పంపిణీ చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సిఎస్ నీరభ్ కుమార్ సూచించారు.జులై ఒకటో తేదీ నుంచి ఇంటింటికి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.. ఇంటికే వచ్చి పెన్షన్ సొమ్ము అందిస్తామని చెప్తున్నారు.. గ్రామ సచివాలయాలకు , బ్యాంకుల వద్దకు ఎవ్వరు వెళ్ళవద్దని పెన్షనర్లకు అధికారులు, సచివాలయం సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు.. పెన్షనర్లు సచివాలయాలకు రావద్దని, ఒకటవ, రెండవ తారీఖుల్లో పింఛన్ దారులు ఇంటి వద్దనే ఉండాలని సచివాలయాల ముందు సిబ్బంది పోస్టర్లు ఏర్పాటు చేశారు. కొత్త ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నా.. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమానికి చంద్రబాబు పెద్ద పీట వేస్తున్నారు. ఇందుకోసం ఎంత రిస్క్ అయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు సీఎం చంద్రబాబు సంకేతాలిచ్చారు.


# నీట్ పేపర్ లీకేజీ కేసులో దూకుడు పెంచిన సీబీఐ.. జర్నలిస్ట్ అరెస్ట్..




వైద్యవిద్యలో ప్రవేశాలకు సంబంధించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం.. యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మీద విమర్శలు వెల్లువెత్తాయి. తమ పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడిందని తల్లిదండ్రులు ఆరోపిస్తుంటే.. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నాయి. దీనిపై పార్లమెంట్ లోనూ చర్చ జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.. సంచలనంగా మారిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న సీబీఐ.. ఇప్పటికే పలువురిని అరెస్టు చేసింది.. తాజాగా.. నీట్ యూజీ పేపర్‌లీక్ కేసులో జార%ండ్ జర్నలిస్ట్ ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు.. శనివారం జమాలుద్దీన్ అన్సారీని అరెస్ట్ చేసిన %జదీ×% అధికారులు అతన్ని విచారిస్తున్నారు. శుక్రవారం ం ఖా ం %ం ం డ్ లో ని హజారీబాగ్‌లో ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్‌ను అరెస్టు చేసిన తర్వాత.. జర్నలిస్ట్ ను అదుపులోకి తీసుకున్నారు. హజారీబాగ్ నగరంలో నీట్ పరీక్ష నిర్వహణకు స్థానిక ఒయాసిస్ స్కూల్ ప్రిన్సిపల్ ఎహ్సానుల్ హక్ స వ ం న్వ య ం క ర్ త గా వ్యవహరించారు. వైస్‌ప్రిన్సిపల్ ఇంతియాజ్ ఆలం ఎన్‌టీఏ అబ్జర్వర్, ఒయాసిస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం స వ ం న్వ య ం క ర్ త గా వ్యవహరించారని.. అధికారులు వెల్లడించారు. వారిద్దరిని పూర్తిస్థాయిలో ప్రశ్నించిన అనంతరం అరెస్టు చేశారు. ఇదే కేసులో జిల్లాకు చెందిన మరో అయిదుగురిని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఈ తరుణంలో వారు ఇచ్చిన వివరాల ఆధారంగా.. జార%ండ్ జర్నలిస్ట్ జమాలుద్దీన్ అన్సారీని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.కేసులో ఇప్పటికే అరెస్టైన హజారీబాగ్ స్కూల్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఈ ఇద్దరు నిందితులకు జర్నలిస్ట్ జమూలుద్దీన్ సహకరించాడని %జదీ×% పేర్కొంది.. నీట్ పేపర్ లీకేజీకి సంబంధించి గుజరాత్‌లోని ఏడు చోట్ల %జదీ×% సోదాలు నిర్వహించింది.. ఆనంద్, ఖేడా, అహ్మదాబాద్, గోద్రా జిల్లాల్లో తనిఖీలు చేశారు. నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో ఇప్పటివరకూ 6 %ఖీ×=%ల నమోదుచేశారు.కాగా.. జూన్ 27న ఈ కేసులో సీబీఐ తొలి అరెస్టు చేసింది . పాట్నాకు చెందిన ఇద్దరు అరెస్టయిన నిందితులు అశుతోష్ కుమార్, మనీష్ కుమార్ ను అరెస్టు చేశారు. పరీక్షకు హాజరైన వారిలో కొందరికి లీక్ అయిన నీట్ ప్రశ్నపత్రం, సమాధానాల కీలను ఇచ్చినట్లు తేలడంతో వారిని అరెస్టు చేశారు. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణను కేంద్ర ఏజెన్సీకి అప్పగిస్తామని విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించిన ఒక రోజు తర్వాత జూన్ 23న సీబీఐ ఎఫ్ఐఆర్ ను నమోదుచేసింది.

# లేహ్‌లో కొట్టుకుపోయిన టీ-72 యుద్ధ ట్యాంక్.

## అయిదుగురు సైనికులు మృతి



లడాఖ్: చైనా సరిహద్దు ఉన్న నదిలో విషాదం చోటుచేసుకున్నది. యుద్ధ ట్యాంక్ ఆ నదిలో కొట్టుకుపోయింది. దాంట్లో అయిదుగురు సైనికులు ఉన్నారు. వారిలో ఓ జేసీవో ఆఫీసర్ ఉన్నారు. నియంత్రణ రేఖ వద్ద లేహ్‌లో ఉన్న దౌలత్ బేగ్ ఓల్డీ ఏరియా వద్ద ఈ ఘటన జరిగింది. రెస్క్యూ అధికారులు ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. మరో నలుగురు గల్లంతయ్యారు.ప్రమాదంలో మరణించిన వారిలో జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్ ఉన్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. శిక్షణలో ఉన్న సైనికులు.. మందిర్ మోర్చ్ వద్ద ఉన్న బోధి నదిలో యుద్ధ ట్యాంక్‌తో క్రాస్ చేస్తున్నారు. ఆ సమయంలో ఆ ట్యాంక్ కొట్టుకుపోయింది.లేహ్ నుంచి 148 కిలోమీటర్ల దూరంలో ఆ ట్యాంక్ ఉన్నది. టీ-72 యుద్ధ ట్యాంక్ ప్రమాదంలో కొట్టుకుపోయింది. ట్రైనింగ్ జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా నీటి మట్టం పెరిగినట్లు అధికారులు చెప్పారు. ఉప్పొంగుతున్న నదిలో యుద్ధ ట్యాంక్‌తో పాటు సైనికులు నీట మునిగి మరణించారు.భారతీయ ఆర్మీ సైనికుల మృతి పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సంతాపం తెలిపారు. దురదృష్టకర సంఘటన జరిగినట్లు తన ఎక్స్ అకౌంట్‌లో వెల్లడించారు. దేశం కోసం విరోచిత సేవలు అందించిన ఆ సైనికులను ఎన్నటికీ మరిచిపోలేమన్నారు. బాధిత కుటుంబసభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో దేశం ఆ కుటుంబాలకు అండగా ఉంటుందని మంత్రి రాజ్‌నాథ్ వెల్లడించారు.

# తెలంగాణలో మరో నాలుగు రోజులు వానలు..!



తెలంగాణలో మరో నాలుగురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం నుంచి బుధవారం వరకు బలమైన, స్థిరమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కామారెడ్డి జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. వాయువ్య, పశ్చిమ మంధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృమైన ఆవర్తనం ప్రభావంతో ఉత్తర ఒడిశా తీరం వద్ద వాయువ్య బంగాళాఖతంలో అల్పపీడనం ఏర్పడిందని.. ఇది సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి





**-జిల్లా కలెక్టర్ గౌతమ్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, జూన్ 29( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గంలోనీ అన్ని డివిజన్ల లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పలు మౌలిక సదుపాయాల కల్పన, జిల్లా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ను శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలోని ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు ఆసుపత్రికి వచ్చి నానారకాల పాట్లు పడుతున్నారని వివరించారు.అలాగే జిల్లా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ గౌతమ్ ను కోరారు. అందుకు కలెక్టర్ గౌతమ్ సానుకూలంగా స్పందించి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ,మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి ,ఫైళ్ల ప్రవీణ్, నేమూరి మహేష్ గౌడ్ , కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాల్లో తోడుంటానని మాట ఇచ్చాను: పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, జూన్ 29( వాస్తవ తెలంగాణ ):సమస్యల కోసం నిరంతరం



పాటు పడతానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మండముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలతో తోడుంటానని ప్రజలకు ఇచ్చిన మాట కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. శనివారం ఉప్పల్ నియోజకవర్గంలోని పాల్చిగూడ, నాచారం, రామంతపూర్, మల్లాపూర్, కుషాయిగూడ, చిలుక నగర్ తదితర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు ఆయన నివాసానికి వచ్చారు. ప్రజలు తమ సమస్యలను పరమేశ్వర్ రెడ్డికి తెలిపి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. తాను నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆయన వివరించారు. అవసరమైన పనుల నిమిత్తం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు. చేయించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# మెడిసిన్ విద్యార్థి చదువుకి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం





-రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా అందజేత
-పేద విద్యార్థులకు మెడిసిన్ ఫీజు కడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని అభినందించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

ఉప్పల్, జూలై 29( వాస్తవ తెలంగాణ ): చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ కి చెందిన అమర్నాథ్ గౌడ్ ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ లో మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. తల్లిదండరులిద్దరూ చనిపోవడంతో మెడిసిన్ చదువు చదివే స్థోమత లేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కేసిఆర్ చేతుల మీదుగా ఎర్రవెల్లి ఫాం హౌస్ లో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కేసిఆర్ మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడిసిన్ సీటు సాధించిన వారికి 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం చెల్లిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, శివ గౌడ్ ,రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లోని పెండింగ్ పనులను పూర్తి చేయాలి : కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





**-ఎండి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్**

హబ్సిగూడ, జూన్ 29( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ డివిజన్లో పెండింగ్ లో ఉన్న పనులను చేపట్టాలని కోరుతూ శనివారం జలమండలి ఎండి శ్రీనివాస్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ వినతి పత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని, డివిజన్లోని పలు కాలనీలలో నూతన డ్రైనేజీ సిస్టం పనులు చేపట్టాలని, అనేక ప్రాంతాల్లో లో ప్రెజర్ తో మంచినీటి సరఫరా జరుగుతోందని ఆయా ప్రాంతాల్లో కొత్త మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్లోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని వినతిపత్రంలో పేర్కొన్నట్టు కార్పొరేటర్ తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని జలమండలి ఎండి శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ వివరించారు. ఎండి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అన్ని పెండింగ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# లేడీస్ ఎంపోరియం ని ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి





రామంతాపూర్, జూన్ 29( వాస్తవ తెలంగాణ ):టివీ కాలనీ రామంతాపూర్ లో నిర్వహకులు సత్తి రెడ్డి రాధ రెడ్డి అద్వర్యం లో శ్రీ బాలాజీ లేడీస్ ఎంపోరియం ని ముఖ్య అతిదిగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లూకాస్ ,సతిరెడ్డి,వలపు శ్రీకాంత యాదవ్ ,సందీప్.భాస్కర్ .సుధాకర్ . అలీం. సురేందర్ రెడ్డి. రాములు. హరిబాబు. జితేందర్ రెడ్డి. కన్నమైన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





చిలుకానగర్, జూన్ 29( వాస్తవ తెలంగాణ ):చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో వర్షానికి బాగా దెబ్బతిన్న రోడ్లను, గుంతల మయంగా మారిన రోడ్ ల ను బీటీ కాంక్రీట్ తో ప్యాచ్ వర్క్ పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శనివారం పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ మాట్లాడుతూ మాన్సూన్ లో మాన్సూన్ సిబ్బంది ఎక్కడ వర్షం పడ్డ యుద్ధ ప్రాతిపదికన వర్షం నిలువలు నిలవకుండా చర్యలు చేపట్టాలని ఏఈ. రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్లను సమయానుసారం పర్యవేక్షించాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్ ,శ్యామ్ ,బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**ఉప్పల్, జూన్ 29( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శివరంజని కళానిలయం గురువర్యులు సంగీత రామకృష్ణ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. రంగపూజ, గణేశా కౌతం, బ్రహ్మాంజలి బృందావన నిలయేహ్, జతిస్వరం, దశావతార శబ్దం, రామాయణ శబ్దం, తిల్లాన అంశాలను కుమారి అద్వైత శ్రీ, అక్షయ, శాన్వి, వర్షిణి, మహాలక్ష్మి, హర్షిత, హిమ ఉజ్వల, యువిక, హారిణి, మిత్రవింద, శ్రావణి , శ్రీనిజ, నిత్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రొఫెసర్ కుమార్ , డాక్టర్ సుధాకర్ , శ్రీలత, భరణి ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను ప్రోత్సహించారు.



# ఉప్పల్ నియోజకవర్గానికి రూపురేఖలు మారుస్తున్న నాయకుడు బండారి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, జూన్ 29( వాస్తవ తెలంగాణ ):నిబద్దత కలిగిన నాయకుడే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తాడు. నటించే వాడైతే అధికారాన్ని అడ్డం పెట్టుకొని అందినకాడికి దండుకుని రాజకీయాల్లో రంగులు మారుస్తారు. ప్రజల జీవితాన్ని మార్చేది ఒక్క సర్కారు పాలనే. మాటలతో కోటలు కట్టే ఎంతో మంది నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు. కానీ లక్ష్మారెడ్డి గారు దానికి పూర్తిగా విరుద్ధం.నిత్యం నియోజక వర్గంలో తిరుగుతూ ప్రజల బాగోగులు చూస్తూ ప్రజల వద్దకే పాలన అనే నినాదాన్ని నిజం చేసిన గొప్ప నాయకుడు తను..కానీ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పెట్టుకొని కంటి మీద కునుకు లేకుండా కష్టపడి మెరుగులు తీసుకొచ్చాడు. నియోజక వర్గంలో ఏ పని ఆగిపోయిన దగ్గరుండి చూసుకుంటూ పని పూర్తి అయ్యేవరకు నిద్రపోడు. ఒక్కమాటలో చెప్పాలంటే నియోజకవర్గ ప్రజల గుండెచప్పుడు మా లక్ష్మారెడ్డి, జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని నియ్యతిగా పనిచేసే వారు ఎప్పుడైనా ఎక్కడైనా ముందుంటారు.అనేదానికి నిదర్శనమే మన లక్ష్మారెడ్డి

# సోమిరెడ్డిని కలిసిన కొలను కుదురు యూత్

మనుబోలు, వాస్తవ తెలంగాణ: నెల్లూరులోనీ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కొలను కుదురు యూత్ కలిసి ముందుగా సోమిరెడ్డిని శాలువలు కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు అందులో మంచి నీటి సమస్య ఎక్కువగా ఉందని వాళ్ళు తెలిపారు వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఆర్డబ్ల్యూఎస్ నెల్లూరు ఈ ఈ కి చరవాణి ద్వారా సమాచారం అందించి వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు ఇంకా సమస్యలన్నిటిని నేను నెరవేరుస్తానని మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి సీనయ్య ,ఆత్మకూరు సురేష్, ఆత్మకూరు పెంచలయ్య, చిట్టేటి శ్రీనివాసులు, కొల్లపూడి రవితేజ, తాడిపర్తి కృష్ణ , తైదుపాటి అమీర్, తూపిలి సుబ్రహ్మణ్యం మరియు కొలనుకుదురు యూత్ పాల్గొన్నారు.



# విద్యా బోధన ద్వారా మానశిక ప్రశాంతత లభిస్తుంది డి.అంజయ్య మండల విద్యాధికారి





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో విశ్రాంతి మండల విద్యాధికారి డి అంజయ్య రైతులకు తెలుగు గణితం బోధించారు. విద్యాబోధన ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు.విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విశ్రాంత ఉద్యోగస్తులు గృహస్థ మహిళలు విద్యార్థులు తమకు దగ్గరలోని పాఠశాలలు కనీసం రోజుకు ఒక గంట బోధించాలని, విద్యార్థులకు నైతిక విలువలు ఆధ్యాత్మిక విలువలు యోగ ఆటలు నేర్పించాలని ఆయన తెలిపారు ఎవరైనా ఆసక్తి ఉన్నవారు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల అనుమతి తీసుకొని బాలబాలికలకు మంచి పౌరులుగా తయారు చేయడానికి ఇది చక్కటి అవకాశం అని ఆయన తెలిపారు. ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం ఈరోజు పెద్దాపూర్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు విశ్రాంత మండల విద్యాధికారి అంజయ్య మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఒక్కరూ కనీసం రెండు ముక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, గోపి ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి విద్యార్థులు సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారు.

# జాబ్ మేళా కు అనూహ్యస్ స్పందన

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో టి ఎస్ కే సి ఆధ్వర్యంలో స్వేర్ సహకారంతో ఈరోజు నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్యస్పందన లభించడం సంతోషదాయకమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలో ఈరోజు స్వేర్ సహకారముతో నిర్వహించిన జాబ్ మేళాలో 130 మందికి పైగా డిగ్రీ మరియు పీజీ చేసిన అభ్యర్థులు పాల్గొన్నారని , వీరిలో ఫార్మ తదితర రంగాలలో అర్హులైన అభ్యర్థులను సెలెక్ట్ చేయడం జరిగిందని వీరికి ఆయా సంస్థలలో ఉపాధి అవకాశాలను కల్పించడం జరిగిందని తెలిపినారు. భవిష్యత్తులో తమ కళాశాలలో టీఎస్ కేసి ఆధ్వర్యంలో భారీ ఎత్తున వివిధ ప్రవేటు సంస్థల సహకారంతో జాబ్ మేళా ను నిర్వహించుటకు ప్రయత్నిస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్, టీఎస్ కేసీ కన్వీనర్




విశ్వేశ్వర శర్మ, టి ఎస్ కే సి మెంటర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో డిగ్రీ విద్యార్థులకు బోధించుటకు వివిధ సబ్జెక్టులలో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు తారా కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు బోధించుటకు ఆంగ్లములో మూడు, పొలిటికల్ సైన్స్ ఒకటి, కామర్స్ విభాగంలో 5, బీబీఏలో రెండు కంప్యూటర్ సైన్స్ విభాగంలో 5 మరియు స్టాటిస్టిక్స్ లో ఒకటి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ పోస్టులకు అతిథి అధ్యాపకులను డెమో మరియు ఇంటర్వ్యూ ద్వారా 3.7.2024 నాడు కళాశాలలో ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపినారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీ డిగ్రీ నందు 55 శాతం మార్కులను కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50% మార్కులను కలిగి ఉండాలని, నెట్, స్లేట్ మరియు పీహెచ్డీ అర్హతలు, బోధనా అనుభవము కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. 3.7.2024 నాడు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు కళాశాలలో ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ మరియు పీజీ మార్కుల మెమొలతో పాటు బోధన అనుభవం, ఉన్నత విద్యార్థులు కలిగిన సర్టిఫికెట్లు మరియు రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూ మరియు డెమో లకు కళాశాలలో హాజరు కావాలని తెలిపినారు. ఏవైనా సందేహాలు ఉంటే 9441069020 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరినారు.

# ఓటు హక్కు పై అవగాహన విద్యార్థి దశలో పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ప్రజా సమస్యలు ఎన్నికలు చాలా కీలకమైనవి ఓటు హక్కు పై అవగాహన విద్యార్థులు పాఠశాల వయసులోనే పెంపొందించుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు శనివారం సదాశిపేట లోని సెయింట్ ఆంట్ నీ పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థులకు కే బినెట్ ఎన్నికలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు పాఠశాలలో స్టూడెంట్ క్యాబినెట్ ఎన్నుకోవడానికి ఎన్నికల ప్రక్రియను నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు దేశ భవిష్యత్తు తరగతి గది నుండి నిర్ణయం అవుతుందని దీనిని మనం సద్వినియోగం చేసుకొని దేశ భవిష్యత్తును కాపాడాలని సూచించారు నేటి బాలలే రేపటి పౌరులు అని తెలిపారు మీరు చదువులో రాణించి ముందు ఉన్నంత స్థాయికి ఎదగాలని అన్నారు

# పోలీసుల ఆరోగ్య రక్షణకు వీక్లీ తప్పనిసరి ఎస్పీ రూపేష్

సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా పోలీసుల ఆరోగ్యంగా ఉండేందుకు వీక్లీ పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎస్పీ రూపేష్ అన్నారు. సంగారెడ్డి పోలీసు మైదానంలో శనివారం పోలీస్ అధికారులకు పేరెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఎస్పీ మాట్లాడుతూ పోలీసులకు క్రమం తప్పకుండా యోగా, రన్నింగ్, వాకింగ్ చేసే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. డ్యూటీ లో ఉండి అలసిపోయిన మనీ అనుకోకుండా ప్రతిరోజు ఉదయం పూట వాకింగ్ గాని మైదానంలో రన్నింగ్ గాని క్రమం తప్పకుండా చేస్తే యోగా గాని ఇలాంటి అలవాట్లు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వుడ్ డి.ఎస్.పి నరేందర్ పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలు అందించిన హోంగార్డును అభినందించిన.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్నటువంటి ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2024 రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహించిన క్రీడల పోటీల్లో పాల్గొన్న అధికారికి ఉత్తమ సేవా చేసిన జహీరాబాద్ హోంగార్డు ఆర్ జైపాల్ కు శనివారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. డ్యూటీ తో పాటు క్రీడలు కూడా హోంగార్డులకు గాని కానిస్టేబుల్ లో గాని అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు జైపాల్ కు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపయోగంగా అంబులెన్సులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఉప పరిశ్రమల సహకారంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్ నిరుపయోగంగా మారాయి. మార్చి మూడవ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతులమీదుగా వీటిని ప్రారంభించారు. వీటిని జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందు చెట్ల కింద వృధాగా ఉంచారు అంబులెన్స్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరుచున్నారు. ప్రజల కోసం ఇచ్చినటువంటి అంబులెన్స్లను చెట్ల కింద పెట్టడం ఏంటి అని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినటువంటి నిరుపేద ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంత్రిగారు ప్రారంభించిన వైద్యాధికారులు సకాలంలో అంబులెన్స్ నడపకపోవడం దీనికి మూలం ఎవరు కారణమని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సేవలకు సంబంధించినటువంటి అంబులెన్స్లను వృధాగా చేయడం కాదని ప్రభుత్వం పట్టించుకోని అంబులెన్స్లను సద్వినియోపరుచుకునేలా చేయాలని ప్రజలు కోరారు.

# మద్యం మత్తులో మందులు డబ్బు మత్తులో అధికారులు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఉదయం బెల్ట్ షాపులు ఓపెన్ కావడంతో మందుబాబులు మద్యం సేవించి ఇలా రోడ్లపై నిద్రిస్తున్నారు జాతీయ రహదారి ప్రధానం కూ డలి వద్ద ఒక దివ్య చక్ర వాహనదారుడు ఫుల్ గా మద్యం తాగి రోడ్డు పక్కనే తన వాహనాన్ని పార్కు చేసి ఇలా సేదా తీరుతున్నాడు ఇంత జరుగుతున్న ఎక్సైంజ్ అధికారులు మాత్రం డబ్బు మత్తులో నుంచి బయటకు రావడంలేదని ప్రజలు వాపోతున్నారు



# పాఠశాలలకు విద్యార్థులు స్వీపర్లుగా మారిన సంఘటన



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ పాఠశాలలో విద్యార్థులు స్లీపర్లుగా మారారు శనివారం ఉదయం పాఠశాలలోని గదులను విద్యార్థులకు శుభ్రం చేయడం పంచాయతీ కార్మికులు పాఠశాలను శుభ్రం చేయాలని ఆదేశాలు ఉన్న పట్టించుకోవడంలేదని తెలిపారు. పాఠశాలలో స్లీపర్లు తప్పకుండా ఉంటారని మరి అలాంటి స్లీపర్లు ఏమైపోయారు పిల్లలతో ఉడిపించడం ఉపాధ్యాయులకు మర్యాదపూర్వకంగా ఉందని గ్రామస్తులు విద్యాశాఖ అధికారులు ఎంఈఓ లు, డీఈవోలు, పనిచేస్తున్నట్లా లేదా అని గ్రామస్తులు తెలిపారు. ఇంత పెద్ద గ్రామంలో అధికారులు పట్టించుకోకపోవడంతో చిన్న మారుమూల గ్రామాల్లో ఇలాంటి చర్యలు తీసుకుంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని స్లీపర్లను పెట్టాలని కోరారు.

# విద్యార్థులకు భోజనం ప్లేట్లు, గ్లాసులు అందజేసిన ఎన్నారై తిరుపత్తిరెడ్డి





మేడ్చల్ వాస్తవ తెలంగాణ :పూడూరు గ్రామానికి చెందిన ఎన్నారై మజ్జిగ తిరుపతిరెడ్డి శనివారం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు ఉచితంగా అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో పాటు అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు, ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం తినేందుకు 400 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు గ్రామ మాజీ సర్పంచ్ బాబు యాదవ్, తన మిత్రుడు యాటవెల్లి మహిపాల్ రెడ్డి తో కలిసి అందజేశారు. లిఅతి త్వరలో వారికి షూ లు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. తాను జన్మించిన ఊరికి సేవా అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు తిరుపతి రెడ్డి తెలిపారు. విద్యార్థులు బాగా చదివి మంచి స్థానాల్లో నిలవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు శశికుమార్ యాదవ్,శ్రీకాంత్, న్యాయవాది దుందిగల్ల మహేందర్, నాయకులు గోపాల్ యాదవ్ , వెంకట్రాంరెడ్డి, చెన్నాయాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాజిపల్లి కాలుష్య సమస్యపై మంత్రిని కలిసిన జేఏసీ సభ్యులు



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలోని కాలుష్య సమస్యపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు శనివారం సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిశారు. కాలుష్య సమస్య నుంచి పారిశ్రామిక ప్రజలను విముక్తి చేయాలని కోరుతూ పర్యావరణ ఉద్యమకారణుడు దండే రమాకాంత్ ఆధ్వర్యంలో జేఏసీ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ దివ్యాంగులకు గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ చేయూత



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :హైదరాబాద్ కుత్బుల్లాపూర్ లోని నిర్మాణ్ హెూమ్ లో నివసిస్తున్న మానసిక మరియు శారీరిక వికలాంగ బాలురకు గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులైన చిట్టేలు కోటేశ్వరరావు - చిట్టేలు హరీష్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులు అందచేయటం జరిగింది. ట్రస్ట్ వ్యవస్థాపకులైన చిట్టేలు హరీష్ స్నేహితుల ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆపదలో వున్నవారిని ఆదుకోవాలనే ధ్యేయంతో గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ అనే స్వచ్ఛంధ సేవా సంస్థ ని స్థాపించి ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ లో సేవలు అందించటం జరిగిందనీ, ఇప్పుడు తెలంగాణా రాష్ట్రంలో కూడ తమ సేవల్ని ప్రారంభించటం చాలా సంతోషంగా వుందని పేర్కోన్నారు. మేము ఈ సంస్థ ద్వారా ఎన్నో వందలమందికి సేవ చేయగలుగుతున్నాము అంటే దానికి తన స్నేహితుల ప్రోత్సాహం కూడా ఎంతో వుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్టేలు కోటేశ్వరరావు - మౌనిక, మాస్టర్ సుకుమార్, హరీష్ చిట్టేలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం కార్మికులతోనే ఉంటా కార్మికుల అన్యాయం జరిగితే సహించేది లేదు



**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.**

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :కోకపేట్ గండిపేట్ "ఆర్ఎంఎక్స్ బిల్డ్ టెక్ రెడీ మిక్స్"కంపెనీ లో డ్రైవర్స్ గా సియాజ్ ఉద్దీన్, ఫైజం ఆన్సరీ, అనే ఇద్దరూ డ్రైవర్స్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది...కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్స్ ఇద్దరికీ కి రెడీమిక్స్ కంపెనీ ఓనర్ ఏప్రిల్, మే రెండు నెలల వేత్తనం ఇవ్వక ఇబ్బంది పెట్టారు దీంతో డ్యూటీ మా-నేయడం జరిగింది.రెడీమిక్స్ ఓనర్స్ డ్రైవర్స్ ఇద్దరికీ రావాల్సిన రెండు నెలల వేత్తనం, ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్స్ ఇద్దరి ని బెదిరించి పంపించేవాడు వాళ్లకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్స్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్ దగ్గరికి వెళ్లి డ్రైవర్స్ ఇద్దరికీ రావలసిన ఏప్రిల్, మే, వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్స్ ఇద్దరికీ ఇప్పించడం జరిగింది... డ్రైవర్స్ మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు..

# సంగారెడ్డి జిల్లా శ్రీ వైకుంటపురంలో వరుణ హెూమం.



సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి :వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంటపురం దేవాలయంలో వరణోహం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు వరదచార్యులు ఆధ్వర్యంలో హెూమము కార్యక్రమం జరిపించడం జరిగినది. అనంతరం వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను జరిపించారు. స్వామివారికి హెూమం నేర్పించడం వలన వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని దేవాలయంలో వరణ హెూమం కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ సంప్రదాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు డాక్టర్ అరుణకుమార్ రాజు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయుడి ఉద్యోగ విరమణ సభ



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని శనివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చంద్రశేఖర్ దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్ మృతికి మంత్రి పొంగులేటి సంతాపం



హైదరాబాద్ ,వాస్తవ తెలంగాణ న్యూస్ : మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతాపం ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# దేవాలయమునకు గ్రానైట్ రాళ్ల సహాయం చేసిన గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



జై జై హనుమాన్

కూసుమంచి వాస్తవ తెలంగాణ:ఈరోజు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారికి కలవడం జరిగింది అందులో భాగంగా గతంలో లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో ఉన్నటువంటి అభయ ఆంజనేయ స్వామి వారికి గ్రానైట్ రాళ్లు ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది ఈరోజు స్వయంగా సార్ ని కలిసి మాట్లాడి గ్రానైట్ ఫ్యాక్టరిలో రాళ్లను ఆటోలో స్వయంగా మోసుకుంటూ లాల్ సింగ్ తండా మాజీ సర్పంచ్ ధరావత్ వెంకట్ యువకులు రాజకీయ యూత్ లీడర్ భూక్యా కృష్ణమూర్తి మంత్రి శీనన్న గారి విరాభిమాని ధరావత్ నరేష్ నాయక్, నాయకులు గూగులో త్ వెంకటీ నాయక్, గ్రామ యూత్ యువకులు భూక్యా చిరు మరియు ధరావత్ నగేష్ నాయక్ పాల్గొనడం జరిగింది జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ జై హనుమాన్

# ఆధునిక పరిజ్ఞానం పై మత్స్యకారులకు శిక్షణ కార్యక్రమం



కూసుమంచి వాస్తవ తెలంగాణ :మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న "రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్-అధునాతన సాంకేతిక పరిజ్ఞానం " అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వరోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం మరియు సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ... "రీసెర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స ను" పూర్తిగా సద్వినియోగపరుచుకొని మత్స్య రైతులు తెలంగాణ రాష్ట్రంలో చేపల దిగుబడిని మరింత పెంచగలరని తెలిపారు. ఈరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమతి డాక్టర్ బి. మమత వెటర్నరీ అసిస్టెంట్, సిరికొండ గ్రామం, మోతే మండలం గారు మాట్లాడుతూ.... తెలంగాణ మత్స్య రైతులు ఆక్వాకల్చర్ రంగంలో ముందుకు రాణించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సబ్సిడీ పథకాలతో పాటు బ్యాంకులలో రైతులకు ఉండే వివిధ పథకాలు మరియు లోన్లను కూడా ఉపయోగించుకొని ఆక్వా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు.శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, మత్స్య పరిశోధన స్థానం పాలేరు, గారుమాట్లాడుతూ..."రీసెర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స లలో" నీటి నాణ్యత ప్రమాణాలు, వాటి యొక్క ప్రాముఖ్యత, యాజమాన్యం మరియు వాటి యొక్క సగటు విలువల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించి క్షేత్రస్థాయిలో వారి చేతుల మీదుగా నీటి నాణ్యత ప్రమాణాలను, (ఖమ్మం నుంచి రైతులు తెచ్చిన వాటర్ శాంపిల్స్) కిట్స్ సహాయంతో కనుగొన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాల ప్రాముఖ్యత మరియు ఉపయోగాల గురించి షెడ్యూల్డ్ కులాల మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు.శ్రీ ఎస్. నాగరాజు సీనియర్ రీసెర్చ్ ఫెలో మత్స్య పరిశోధన స్థానం పాలేరు గారు మాట్లాడుతూ.... "రీసెర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్స" లలో సం-సాధారణంగా వచ్చే చేపల వ్యాధులను గూర్చి మరియు వాటి యొక్క నివారణ మార్గాలను గురించి అదేవిధంగా చేపలకు వచ్చే వ్యాధులను నిర్ధారించడానికి, వ్యాధి నివారణ చర్యలు చేపట్టడానికి, కేంద్ర ప్రభుత్వం వారి సహకారంతో ఎన్ బి ఎఫ్ జి ఆర్ మరియు నాస్పాడ్ వారు కలిసి సంయుక్తంగా ప్రవేశపెట్టిన "రిపోర్ట్ ఫిష్ డిసీజెస్ యాప్" గురించి తెలంగాణ మత్స్య రైతులకు సవివరంగా వివరించడం జరిగింది.చివరిగా ప్రశంస పత్రాలను మత్స్య రైతులకు అందించారు.

# దొడ్డికొమురయ్య వర్ధంతి సభ్యని జయప్రదం చేయండి



వాస్తవ తెలంగాణ కూసుమంచి: జూన్ 4వ తేదీన జరిగే దొడ్డి కొమ-రయ్య వర్ధంతి సదస్సును జయప్రదం చేయండి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలను, భూస్వాములను గడగడలాడించి ప్రజల కోసం ప్రతిఘటన పోరాటంలో అసువులు బాసిన తొలి అమ-రవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కూస-మంచి గ్రామంలో జరిగిన పాలేరు డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఆగునూరి మధు పాల్గొని మాట్లాడారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు దేశంలో పెట్రేగిపోతున్న పాసిజానికి వ్యతిరేకంగా, హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాటి నుండి నేటి వరకు దున్నేవారికి భూమి దక్కకుండా భూస్వాములు రూపం మార్చుకొని వేలాది ఎకరాలను తమ కబంద హస్తాలలో పెట్టుకున్నారన్నారు. కారిడార్ ల పేరుతో, సెజ్ ల పేరుతో, పరిశ్రమల పేరుతో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను దోచుకు తింటున్నారన్నారు. ఆదివాసీలను, గిరిజనులను, పేద ప్రజలను అణసివేసే కుట్టలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజలకు కావాల్సిన చట్టాలను చేయకుండా భారత రాజ్యాంగాన్ని మార్చివేసే దుర్మార్గమైన విధానాలను ప్రభుత్వాలు పాలకులు తీసుకొస్తున్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో దొడ్డి కొమ-రయ్య లాంటి త్యాగాలను నెమరు వేసుకుంటూ మరో స్వతంత్ర పోరాటానికి ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో తిరుగుబాటుకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరు వెంకటరామిరెడ్డి, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, డివిజన్ నాయకులు ఐ వెంకన్న, గొర్రెపాటి రమేష్, శీలం సుదర్శన్, మాతంగి రామస్వామి, చెరుకుపల్లి వీరయ్య, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, ఎస్కే రహీం, శ్రీకాంత్, పోలేపొంగు నాగయ్య, భత్తుల ఉప్పలయ్య, ఉమాశంకర్, నరసింహ, పోకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ మీటింగ్ లో 45వ వార్డు నందు సమస్యల పై ధ్వజమెత్తిన కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్



సూర్యాపేట మున్సిపాలిటీ
గండూరి పావని కృపాకర్ - 45వ వార్డు కౌన్సిలర్

సూర్యాపేట టౌన్, జూన్ 29 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ లో 45వ వార్డులో త్రాగు నీటి నల్లా, కొత్త విద్యుత్ దీపాల,కుక్కల బెడద సమస్యల పై మున్సిపల్ కమిషనర్, %రాజు% గారి పై ధ్వజమెత్తారు.వార్డులో పలు వీధుల్లో నల్లా వొచ్చే సమయంలో కొన్ని ఇండ్లలో సరిపడ నీళ్ళు కూడా రావడం లేదని మరియు కొన్ని ఇండ్లల్లో నల్లానే రావట్లేదని సూచించారు.గతంలో పలు అంశాలపై నీటి ఎద్దటి, విద్యుత్ దీపాల, కుక్కల బెడద మొదలగు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ గారికి లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. కావున వెంటనే స్పందించి సమస్యలపై దృష్టి కేంద్రీకరించి పరిష్కారం చూపాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ గారు కోరారు.

## జూలై 3న గరికపాటి నర్సింహా రావు ఆధ్యాత్మిక ప్రవచనం



సూర్యాపేట టౌన్,జూన్ 29 (వాస్తవ తెలంగాణ న్యూస్) :జులై 3 బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో ఆధ్యాత్మిక ప్రవచకులు మహా సహస్రవదాని, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు చే కర్మ సిద్ధాంతంపై భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనము బోధించనున్నట్లు నిర్వాహకులు బొమ్మిడి అశోక్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని రవి మహల్ లో ఏర్పాటుచేసిన విలేకర్ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తన ఆధ్యాత్మిక బోధనలతో ఎంతోమందినీ ఆధ్యాత్మిక చింతన వైపు మళ్లించి తన వాగ్వైభవంతో నవ్వులను పండించడమే కాకుండా, ఆలోచనలను రగిలించే సంస్కరణ రణ పండితుడు, మహా సహస్రావధాని, ప్రవచన కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి గరికపాటి నరసింహారావుఅన్నారు. జూలై 3 బుదవారం శనివారం సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు జరుగు ఈ ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమానికి ఆధ్యాత్మిక వేత్తలు, పట్టణ ప్రముఖులు, సాహిత్య అభిలాశులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ ప్రవచన కార్యక్రమము సాయంత్రం 5 గంటల కు ప్రారంభము అవుతున్న0దున సమయ పాలన పాటి0చి ఆధ్యాత్మిక సభ ప్రాంగణం కు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సన్నిధి అరణ్య డెవలపర్స్, వి కేర్ హాస్పిటల్, గ్లోబల్ కంటి ఆసుపత్రులతో పాటు ఫంక్షన్ హాల్ సౌకర్యం కల్పించిన కర్నాటి రవి కుమార్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో తూముల ప్రవీణ్, నూకల శైలేందర్, బొడ్డు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుంది

సూర్యాపేట టౌన్, జూన్ 29 (వాస్తవ తెలంగాణ న్యూస్) :కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ గండూరి కృపాకర్ కుట్టు శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చని లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షురాలు బీరవోలు హైమావతి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో శనివారం స్థానిక విద్యానగర్లో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న



మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి ఆధ్వర్యంలో ఈ కుట్టు శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం మూడు విడుతలుగా నిర్వహించిన ఈ శిక్షణలో 120మంది మహిళలు శిక్షణ పొందారన్నారు. ఈ శిక్షణకు మహిళలు ఒక్కొక్కరూ రూ 300 చెల్లించాల్సి ఉండేదని కానీ ఆ భారం వారిపై పడకుండా శిక్షకురాలికి రూపు పదివేల వేతనం తన సొంత ఖర్చులతో ఇచ్చినట్లు తెలిపారు. ఈ కుట్టు శిక్షణ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడి స్వ-యం సమృద్ధి' సాధిస్తారన్నారు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి సెక్రటరీ వెన్న కవిత, ట్రెజరర్ ధాకా విజయలక్ష్మి, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట సెక్రటరీ వెంపటి శబరి నాద్, మండది రమాదేవి, కేతిరెడ్డి పద్మ, కొప్పు సందీప్, ముదులగర్ కళ్యాణ్, ఎండి. ఇస్మాయిల్, అనిల్, శిక్షకురాలు రేణుక తదితరులు ఉన్నారు.

# బోడుప్పల్ హస్తమయం



బోడుప్పల్, వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మరో మున్సిపాలిటీ కాంగ్రెస్ విషమైంది 28 మొత్తం 28 మంది సభ్యులను మున్సిపల్ కార్పొరేషన్ లో టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీలో చేయడంతో బోడుప్పల్ నగర కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ పరవశం చూసు కుంది. కీసర ఆర్డీవో సమక్షంలో నిర్వహించిన మేయర్ అవిశ్వాస పరీక్షలో మొత్తం 28 మంది సభ్యులకు గాను 22 మంది కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు ప్రకటించారు. కాగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఎవరు ఈ అవిశ్వాస తీర్మానంలో పాల్గొనలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర అజయ్ యాదవ్ ను మేయర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. త్వరలోనే డిప్యూటీ మేయర్ ను ఎన్నుకోనట్లు ఆర్డీవో ప్రకటించారు. ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో ఇక్కడి ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధిలో పోటీపడుతూ పనిచేస్తానని హామీ ఇచ్చారు. మరో ఆరు నెలల కాలం గడువు ఉండడంతో ఈలోపు సీఎం నుంచి ప్రత్యేక నిధులు

## ఆర్మూర్ మోడల్ స్కూల్ వసతి గృహంలో రెండు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్ జూన్ 29, వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తాలో గల తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ లోని వసతి గృహంలో రెండు పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వసతిగృహం వార్డెన్ సునంద ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహంలో హెడ్ కుక్కు పోస్టుకు ఒక ఖాళీ ఉందని, ఆ ఉద్యోగానికి నెలకు 7800 రూపాయల వేతనం ఉంటుందని, అలాగే వసతిగృహం కు వాచ్ ఉమెన్ ఒక పోస్టు ఖాళీ ఉందని వాచ్ ఉమెన్ ఉద్యోగానికి నెలకు 8710 వేతనం ఉంటుందని వార్డెన్ వెల్లడించారు. ఈ రెండు ఉద్యోగాలకు పదవ తరగతి పాసైన మహిళా అభ్యర్థులు అర్హులని ఆమె తెలిపారు. ఆసక్తిగల మహిళలు జూలై 5వ తేదీ లోపు మోడల్ స్కూల్ లోని వసతి గృహంలో వార్డెన్ సునందను సంప్రదించి ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని వార్డెన్

## నాలాలపై మరియు బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

సూర్యాపేట టౌన్,జూన్ 29 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట పట్టణంలో చెరువులను కుంటలను కబ్జా చేసి బఫర్ జూన్లో నిర్మించిన కట్టడాలను మరియు నాళాలను ఆక్రమించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించి దానికి కారణమైన ఆక్రమణదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ




ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో సద్దలచెరువు పుల్లారెడ్డి చెరువు వీటితోపాటు మరికొన్ని కుంటలను రియల్ వ్యాపారస్తులు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టి అమాయకులకు వాటిని అమ్ముతున్నారు వీటిని మునిసిపాలిటీ సిబ్బంది, రెవిన్యూ అధికారులు పట్టించుకోకుండా వారిచ్చే లంచాలకు అలవాటు పడి యదేచ్ఛగా చెరువులు కబ్జా కావడానికి కారణమవుతున్నారు. అదేవిధంగా సూర్యాపేట పట్టణంలో నాలాల పైన అనేకచోట్ల అక్రమ నిర్మాణాలు వెలిశాయి ఈ నిర్మాణాలు మునిసిపాలిటీ వారికి తెలిసి కూడా చూచి చూడనట్లుగా వదిలేస్తున్నారు దీని వల్ల వర్షాకాలం వస్తే పట్టణ శివారు కాలనీలలో నివసించేవారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అదేవిధంగా నాళాలు కబ్జాకు గురిగాటం వల్ల వర్షాలు వచ్చినప్పుడు మురికినీరు తన్నుకొని బయటకు వచ్చి ప్రజలకు అసౌకర్యంగా ఇబ్బందిగా మారి అనేక రోగాలకు కారణమవుతున్నాయి ఇకనైనా మునిసిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదిక పైన ఆక్రమణ గురైన చెరువులను స్వాధీనం చేసుకొని బఫర్ జోన్ లో నిర్మించిన కట్టడాలను కూల్చి వేసి అదేవిధంగా నాళాల పై నిర్మించిన కట్టడాలను కూల్చివేసి ఆక్రమణకు కారణమైన ఆక్రమణదారుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ ఆఫీస్ ముందు మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా చేశామని అన్నారు ఈ ఆక్రమణలపై చర్యలు తీసుకోకపోతే మునుముందు మా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో %ూఔ% జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ ఉపాధ్యక్షులు సూరారం రేణుక కోశాధికారి జయమ్మ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్ డి హుస్సేన్ %ూ% జిల్లా నాయకులు వాసా కరుణాకర్ పార్టీ డివిజన్ నాయకులు ఎస్కే సయ్యద్ ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు వాజీద్ రావుల వెంకన్న పిఓఎల్ నాయకులు శ్రీకాంత్ గణేష్ రమేష్ సైదులు మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత యోగ ప్రాణయామ విజ్ఞాన శిక్షణ శిబిరం




ఆర్మూర్ జూన్ 29 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :పతాంజలి యోగ సమితి మరియు భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఇందూరు జిల్లా వారి ఆధ్వర్యంలో పరమ పూజ్య యోగ ఋషి స్వామి రాందేవ్ జి మ౦-రాజ్ దివ్య ఆశీస్సులతో ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పది రోజులపాటు (01-07-2024 నుండి 10-07-2024వరకు) ఉచిత యోగ ప్రాణయామ విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ఉదయం 5:30నిమిషాల నుండి 7:00 గంటల వరకు పురుషులు మరియు స్త్రీలు, సాయంత్రము 5:30 నిమిషాల నుండి 6:30 నిమిషాల వరకు (స్త్రీలకు మాత్రమే) నిర్వహించడం జరుగుతుందని పతాంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు టి. బుచ్చన్న తెలపడం జరిగింది. శిక్షణా తరగతులకు వచ్చువారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలసిందిగా తెలపడం జరిగింది.

బుచ్చన్న (యోగా టీచర్) 9866413005
జయ రాజ్ దొండి
9491345871
జగన్ మోహన్ రెడ్డి 9440155100
సునిత దోండి 79950 14497
సత్యనారాయణ 98484 11348
లిక్కి.శంకర్ 90481 63014

## భారీ వరదలకు.. గంగా నదిలో కొట్టుకుపోయిన కార్లు



డెహ్రాడూన్: ఉత్తరాదిలో భారీ స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అన్ని ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. ఈ నేపథ్యంలో గంగా నదీ ప్రవాహంలో పలు కార్లు కొట్టుకుపోయాయి. ఈ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎడతెగని వర్షాలకు ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్, హరిద్వార్, హల్ద్వానీ, కోట్‌ద్వార్‌తో సహా పలు నగరాల్లో భారీగా వరదలు సంభవించాయి.కాగా, హరిద్వార్‌లో శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షం కారణంగా వీధులు జలమ-యమయ్యాయి. అలాగే భారీగా ఆస్తి నష్టం జరిగింది. వరద నీటి ఉధృతకు పార్క్ చేసిన కార్లు గంగా నదిలో కొట్టుకుపోయాయి. ఇది చూసి స్థానిక ప్రజలు భయాందోళన చెందారు. ఈ వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## ఇంకా స్పేస్ స్టేషన్లోనే సునీతా విలియమ్స్




ఈ నెల ప్రారంభంలో ప్రముఖ ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్ ఆమె కొలీగ్ బుచ్ విల్ మోర్ ఇద్దర్నీ నాసా స్పేస్‌కి పంపించిందన్న విషయం గుర్తుందా..? నిజానికి ఆటంకాలతోనే మొదలైన వాళ్ల ప్రయాణం ఇప్పుడు ఆందోళనకరంగా మారింది. అసలు ఆమె భూమిపైకి ఎప్పుడొస్తారన్న క్లారిటీ రావట్లేదు. నాసా కూడా ఆమె తిరుగు ప్రయాణంపై ఆ రోజొస్తారు.. ఈ రోజొస్తారని చెబుతున్నారే తప్ప%ొ%పూర్తి స్థాయిలో స్పష్టత ఇవ్వడం లేదు . భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ రోదసి యాత్ర ఇది మూడోసారి.అయితే వాళ్ల మిషన్ కేవలం 8 రోజులు మాత్రమే అంటే జూన్ 13 తిరిగి భూమికి రావాల్సి ఉంది. కానీ అలా జరగలేదు. ఆ తర్వాత వాళ్లిద్దరూ జూన్ 26న తిరుగు ప్రయాణం అవుతారని నాసా చెప్పింది.. కానీ మళ్లీ అదే సమస్య స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారి ప్రయాణం వాయిదా పడినట్టు నాసా ప్రకటించింది. వ్యోమనౌకలో హీలియం లీకేజీ సమస్య ఏర్పడటంతో దాన్ని సరిదిద్దే పనిలో స్టార్ లైనర్ ఇంజనీర్లు ఉన్నారు. అయితే ఇప్పటికీ ఇంకా పరిష్కారం దొరకలేదు. దీంతో సునీతా విలియమ్స్, మరో వ్యామోగామి బుచ్ విల్ మోర్ ఎప్పుడు భూమికి తిరిగి వస్తారన్న విషయంలో స్పష్టత లేదు.

## సరస్వతీ శిశుమందిరంలో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు

# కుట్టు మిషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం.**

గూడూరు, వాస్తవ తెలంగాణ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిరంలో పలు సేవా కార్యక్రమాలను ఆ క్లబ్ అధ్యక్షులు రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఏడాది అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. వచ్చే ఏడాదికి కూడా ఇదే పాలకవర్గాన్ని కొనసాగించేలా తీర్మానించినట్లు తెలిపారు. అనంతరం నిరుపేద మహిళల జీవనోపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అలాగే ఆహార చేయూత కార్యక్రమంలో బాగంగా 15 మందికి నెలకు సరిపడా ఫల సరుకులు పంపిణీ చేశారు. అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రవిచంద్ర, శివయ్యల దాతృత్వంతో 25మంది చీరలు పంపిణీ చేశారు. సీనియర్ లయన్ సోమిశెట్టి చెంచురామయ్య మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిస్టిక్



ఛైర్మన్ మల్లెమాల మురళి రెడ్డి రామ్మోహన్ ట్రెజరర్ వీరేంద్ర నాథ్ పాస్ట్ ప్రెసిడెంట్లు ఎస్ వి ఎల్ ప్రసాద్ జక్కం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కళ్యాణ సాయి రూపేష్ రెడ్డి మదనమేటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పత్రాల లికేజీకి నిరసనగా జంతర్ మంతర్ వద్ద పార్లమెంట్ ముట్టడి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 29 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :

నీట్ పరీక్ష పత్రాల లికేజీకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న సేవలాల్ రాథోడ్ తెలంగాణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపి , సోషల్ మీడియా చైర్మన్ నరాల నిహార్ తదితరులు

## అక్షర కౌముది సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

**శక్తి కేంద్రాలు విద్యాలయాలు: తులసి విజయ లక్ష్మీ**

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :సమాజ సేవలో అక్షర



కౌముది సంస్థ ఎప్పుడు ముందుంటుంది అలాగే నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థుల భవితను నిర్దేశించే శక్తి కేంద్రాలు పాఠశాలలు అని అక్షర కౌముది సంస్థ అధ్యక్షురాలు తులసి విజయ లక్ష్మీ అన్నారు. శుక్రవారం అక్షర కౌముది సంస్థ దాతలు త్రి శక్తి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులకు అక్షర కౌముది సంస్థ, దాతల సహకారంతో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ సంస్థల అధ్యక్షురాలు తులసి విజయ లక్ష్మీ , సూర్య కుమారి మాట్లాడుతూ తమ సంస్థ గత ఐదు సంవత్సరాలుగా సాహిత్య ,సామాజిక సాంస్కృతిక రంగాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్స్ అందచేసాము అని అన్నారు. పాఠశాలలో 6,7,8 వ తరగతులు చదువుతున్న దాదాపు 350 మంది విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ దాతల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సంస్థ ఆధ్వర్యంలో ముందు ముందు




విద్యార్థులకు అనేక పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ విద్యార్థులను ప్రోత్సహించే అనేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఇట్టి సద్ అవకాశం కల్పించిన పాఠశాల అధ్యాపక బృందం అందరికీ సంస్థ పక్షాన వినమ్ర నమస్సులు తెలియ జేస్తూన్నాము .పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులు ఉంటారు వారికి ప్రభుత్వం పరంగా కొన్ని సదుపాయాలు ఉన్నప్పటికీ ఇంకా మెరుగైన విద్యా ను విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో అక్షర కౌముది సంస్థ త్రిశక్తి సేవా సమితి వంటి అనేక స్వచ్ఛంద సంస్థలు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం మరియు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభ ను వెలికతీసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టడం హర్ష దాయకం అన్నారు. ఈకార్యక్రమంలో అక్షర కౌముది సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తులసి వెంకట రమణా చార్యులు కార్యవర్గ సభ్యులు బచ్చలి మాధవి, , సూర్య కుమారి శ్రీనివాస రావు, రామ-సాయి బాబు,గాయత్రి, లలిత రేణుక, జి వి రమణా, తెనాలి శేషు కుమార్, సమయ, జ్యోతి, సీత, పావని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు రాజేశ్వరి, అరుణ ,రాజ్య లక్ష్మి , కిరణ్మయి, మల్లయ్య, రాజ శేఖర్ , ఆనంద్ బాబు, పుష్ప లత, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు ఆర్థిక సాయం దరఖాస్తు చేసుకోవాలన్న మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలు ఉత్సవాలు మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న నేపథ్యంలో మల్కాజ్ గిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ప్రైవేటు దేవాలయాలకు ఆర్థిక సాయం కోసం వారం రోజుల్లో ఆలయ కమిటీలు రెండు సెట్ ల దరఖాస్తులను (ఆలయ లెటర్ హెడ్ పై దరకాస్తు, ఆలయ ఫోటోలు, ఆలయం బ్యాంకు వివరాలు, ఆలయ నిర్వాహకుడి ఆదార్ కార్డ్, మొబైల్ నెంబర్, గత సంవత్సర చెక్కు కాపీ సమర్పించాలి. మరిన్ని వివరాలకు 9154959927, 9133999507 నంబర్లను సంప్రదించండి) పైన తెలిపిన అన్ని డాక్యుమెంట్లను బొయిన్ పల్లి సౌజన్య కాలనీలోని మల్కాజ్ గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెండు సెట్ లు అందజేయాలని మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.

## మెగా జాబ్ మేళ కార్యక్రమం ప్రారంభించిన జాయింట్ కలెక్టర్

వాస్తవ తెలంగాణ కూసుమంచి: మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని



ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జ్యోతి ప్రజ్వలన ప్రారంభించిన అధికారులు పాలేరు గ్రామంలో బి వి రెడ్డి

ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ జిల్లా పరిషత్ సీఈవో వినోద్ జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ సునీల్ కుమార్ రెడ్డి కూసుమంచి జనార్ధన్ సిఐ కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ గార్లు పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమని అన్నారు ఈ కార్యక్రమాన్ని జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు ఉ పయోగించుకోవాలని కోరారు ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 60 కంపెనీలు వారు పాల్గొన్నారు 5000 మందికి జాబులు కల్పించే అవకాశం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దశదినకర్మలో పాల్గొన్న డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు

వాస్తవ తెలంగాణ ఖమ్మం: ఈ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ . కామేపల్లి మండలం బండిపాడు గ్రామంలో గుగులోతు కృష్ణ గారి తండ్రి గుగులోతు శంకర్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. శుక్రవారం నాడు జరిగిన వారి దశదిన కార్యక్రమంలో లో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి అతని సేవలను కొని యాడారు శంకర్ గారి మృతి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని శంకర్ గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య బానోత్ నరసింహారావు నాయక్ గుగులోతు లచ్చిరాం, గుగులోతు నాగేశ్వరరావు ,గుగులోతు మంగ్య, కురుసం రవి, గుగులోతు రవి



, గుగులోతు శ్రీనివాసరావు ,జాటోతు రామ,ముత్యబోయిన సత్యనారాయణ, గుగులోతు కిషన్, గుగులోతు బాసు, గూగుల్ పంతులు, జాటోద్ బాలాజీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం వాస్తవ తెలంగాణ : మాజీ ప్రధాని పీవీకి ఢిల్లీలో నివాళు

లర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి ఖమ్మం: మాజీ ప్రధాన మంత్రి పీవీ.నరసింహారావు 103వ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఘన నివాళి అర్పించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పీవీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..జాతీయ రాజకీయాలలో అపర చాణక్యుడిగా పేరొందారని తెలిపారు. పీవీ తన సరళీకృత ఆర్థిక విధానాలతో ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేశారని చెప్పారు. బహుభాషా కోవిధుడని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. దేశం పక్షాన గొప్ప ఆర్థిక వేత్తగా నిలిచారని, ఆయన ఆశయ సాధనకు అంతా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహా కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం వాస్తవ తెలంగాణ : నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పీవీ నరసింహారావు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మేన్ రాయల నాగేశ్వరరావు, నగర కార్పొరేషన్ మేయర్ పునుకొళ్ళు నీరజ లు దివంగత నేత భారతదేశ మాజి ప్రధాని స్వర్గీయ శ్రీ పి వి నరసింహరా వు గారి జయంతి ని పుర-స్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ. బహుభాషా కోవిదుడు నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పీవీ నరసింహారావు అని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. అనతరం నగర కార్పొరేషన్ మేయర్ పుణుకొళ్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మేన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ..తెలంగాణ ముద్దు బిడ్డగా ప్రధాన మంత్రి హొదాలో ఆయాన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర %ాదీజ% సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు %దీ ఎ% రబ్బానీ,జిల్లా %×చీఖజ%, మైనారిటీ,%ాజ% సెల్ అద్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, ఆళ్ళ అంజిరెడ్డి, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి నాయక్,జిల్లా %ాదీజ% సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, జిల్లా నాయకులు శెట్టి రంగారావు,%వీణ్% పాషా, నగర కాంగ్రెస్ నాయకులు బీరెడ్డి రమేశ్, గడ్డం వెంకటయ్య, రజి, కొలిపొంగు రమేశ్, శ్రీదేవి, ప్రతిభారెడ్డి, సంపటం నరసింహారావు, వాసిమ్ ,తవిడబోయిన రవి,భూక్యా సురేష్ నాయక్, గాదర్ బాబు, నూకారపు వేంకటేశ్వర్లు, మహమ్మోద్, కాసిబోయిన శ్రీను, జయ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కృషితో మనోహరాబాద్ ను ఉత్తమ మండలం గా తీర్చిదిద్దాం: ఎంపీపీ పురం నవనీత రవి




మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తెలంగాణా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్ల తూప్రాన్ మండలం నుండి మనోహరాబాద్ మండలం కొత్తగా ఏర్పాటు ఏర్పాటు చేసుకుని కరోనా పరిస్థితిలను ఎదుర్కొని మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దామని మనోహర బాద్ మండల ఎంపీపీ పురం నవనీత రవి అన్నారు. మనోహరాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు ఐదు సంవత్సరాల పరిపాలనలో నూతల మండలం ఏర్పాటైనప్పటికీ తాము అధికారులు ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలతో ఉత్తమ మండలం గా అవార్డు అందుకున్న అని దీనికి అధికారులు, ప్రజాప్రతినిధుల కృషి ఉందని అన్నారు నూతన మండలం గా ఏర్పడగానే రెండు సంవత్సరాలు కరోనా వల్ల అభివృద్ధి వెనుకడుగు వేసినప్పటికీ మండల ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కరోనా కాలంలో ప్రజలను ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారిని ఆదుకున్నామన్నారు మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఐఓసీ భవనం తహసిల్దార్ కార్యాలయం ఎంపీపీ కార్యాలయం పోలీస్ స్టేషన్ అంటే భవనాలు ఏర్పాటుకు కృషి చేశానని అన్నారు తాము ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోయారని నిధులు కొరత వల్ల కూడా అభివృద్ధి ఆటంకం ఏర్పడినప్పటికీ సాధ్యమైనంత వరకు ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేశామని అన్నారు అధికారులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు సహకారంతో ఆదర్శ మండలముగా తీర్చిదిద్దానని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైసీ ఎంపీపీ విట్టల్ రెడ్డి. ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి. తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి. ఎంపీటీసీ లతా వెంకట్ గౌడ్, అధికారులు తదితరులు హాజరయ్యారు అనంతరం మండల సర్వసభ్య సమావేశం జరిగింది

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028